క్లుప్తంగా

రామకృష్ణాపురానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు



కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

చింతకాని: బీఆర్ఎస్ బహిరంగ సభ సందర్భంగా ఖమ్మం వచ్చిన మల్కాజ్‌గిరి, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతురావు, అరికపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద గౌడ్ మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి బుధవారం విచ్చేశారు. గ్రామానికి చెందిన శెట్టి సతీష్, శ్రీకాంత్ ఇరువురు తన నివాసంలో భోజనాలను చేసి కార్యకర్తలతో ముచ్చటించిన అనంతరం వాహనాల ర్యాలీతో సభా ప్రాంగణానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, ఉపసర్పంచ్ కల్వకుంట నిర్మల, బీఆర్ఎస్ నాయకులు కురుగుంట్ల రవీందర్‌రెడ్డి, శెట్టి మోహన్‌రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ సభ పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు..

తల్లాడ: బీఆర్ఎస్ ఆవిర్భావ సభ కోసం తల్లాడలో ప్రయాణికులను ఎటు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం, సామాన్య ప్రజలు నిత్యావసర సరుకులు తెచ్చుకోకుండా దుకాణాలను, వివిధ రకాల షాపులన్నింటినీ పోలీసుల చేత మూసివేసి అసౌకర్యం కల్గించడం ఏమాత్రం సరైంది కాదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అన్నారు. ఇంతకు ముందెన్నడూ సభలకు ఈ విధంగా ప్రజలను ఇబ్బంది పెట్టలేదని ఆయన తెలిపారు. ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వమే ఇలా ప్రజల ఇబ్బందులకు కారణం కావడం సబబు కాదన్నారు. విద్యార్థులకు సెలవు ప్రకటించడం ఏమాత్రం సరైందని ప్రశ్నించారు.

సీఎం కేసీఆర్‌వి మోసపూరిత హామీలు

కారేపల్లి: సీఎం కేసీఆర్‌వి మోసపూరిత హామీలని కాంగ్రెస్ కమిటీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని భాగ్యనగర్‌తండా, ఉసిరికాయపల్లి, పోలంపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం పేరుతో తెలంగాణ దళితులను, నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, హర్షానాయక్, ధరావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, వాంకుడోతు గోపాల్, ధరావత్ వినోద్, ఎస్‌కే అప్సర్, రాజేష్, బాలకృష్ణ, లకావత్ రాజేష్, భూక్యా తారాచంద్, ప్రేమ్‌కుమార్, వినోద్‌కుమార్, చంటి, అలీ, విష్ణు, కిషన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో నగర సంకీర్తన



నగర సంకీర్తనలో తిరుపతమ్మ, గోపయ్యస్వామి మాలాధారులు

ముదిగొండ: మండలంలోని కమలాపురం, అయ్యగారిపల్లిలో తిరుపతమ్మ, గోపయ్యస్వాముల మాలాధారులు బుధవారం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. స్వాములు వీధుల్లో మేళ్ల తాళాలతో, దీపాన్ని చేతబూని బజనలు చేశారు. కీర్తనలు ఆలపించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

మధిర: మండలంలోని కృష్ణాపురానికి చెందిన నల్లబోతుల నాగేశ్వరరావు పూరిగుడిసెలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి దగ్ధమైంది. ఈ ఘటనలో నిత్యావసర సరుకులు, పత్తి అమ్మగా వచ్చిన రూ.లక్ష నగదుతో పాటు ఆరు క్వింటాళ్ల పత్తి పూర్తిగా కాలిపోయాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది మంటల్ని ఆర్పివేయగా, ఘటన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. ఈమేరకు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లి: సత్తుపల్లి సెక్షన్ పరిధిలోని కృషిబైపాస్‌రోడ్డులో 11కేవీ విద్యుత్ లైన్ మరమ్మతులు చేపట్టడం వల్ల గురువారం ఉదయం 9.30 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్ సభకు తరలి వెళ్లిన శ్రేణులు

ఖమ్మంలో నిర్వహించే భారత రాష్ట్ర సమితి బహిరంగ సభకు బుధవారం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.. బస్సుల్లో, కార్లలో భారీగా తరలి వెళ్లారు. ఆయా మండలాల్లోని పార్టీ మండలాధ్యక్షులు బహిరంగ సభకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజేలు, నృత్యాలు, బాణాసంచాలతో కార్యకర్తలు సందడి చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలిన ఎమ్మెల్యే రాములు నాయక్, కార్యకర్తలు



వైరారూరల్: ఖానాపురం నుంచి బీఆర్ఎస్ సభకు వెళ్తున్న కార్యకర్తలు



ముదిగొండ: బాణాపురం నుంచి..



కొణిజర్ల: తనికెళ్ల నుంచి పాదయాత్రగా సభకు వెళ్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



ఎర్రుపాలెం: తెల్లపాలెంలో..



కల్లూరురూరల్: పేరువంచలో..



చింతకాని: వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న మండలాధ్యక్షుడు పుల్లయ్య



తల్లాడలో..



కల్లూరులో..



సత్తుపల్లిటౌన్: వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మహేష్



సత్తుపల్లిరూరల్: రజక సంఘం ఆధ్వర్యంలో.. సభకు వెళ్తున్న దృశ్యం

వాహనాలన్నీ ఒక్కసారే..

- భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్
- శ్రమించిన పోలీసులు



తనికెళ్ల వద్ద నిలిచి పోయిన వాహనాలు

కొణిజర్ల: బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు నలుదిక్కుల నుంచి వాహనాలన్నీ ఒక్కసారే సభా వేదిక వద్దకు రావడంతో కొంత సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. వందలాది వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. సత్తుపల్లి వైరా రోడ్డులో సత్తుపల్లి, మధిర, వైరా, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, పినపాక నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలు తరలి వచ్చారు. మధ్యాహ్నం 1 గంటల నుంచి అన్ని నియోజకవర్గాల నుంచి వాహనాలన్నీ ఒకేసారి రావడంతో సభాస్థలానికి వెళ్లేందుకు కార్యకర్తలు కొద్దిసేపు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు ముందస్తుగానే నియోజకవర్గాల వారిగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినా ప్రజలను నడిపించకుండా సభా వేదిక వద్దకు పంపించాలని బీఆర్ఎస్ నాయకులు చెప్పడంతో అన్ని వాహనాలను సభా వేదికకు దగ్గరగా చింతకాని రోడ్డులో తరలించారు. దీంతో అన్ని నియోజకవర్గాల నుంచి వందలాది వాహనాలు ఒకేసారి రావడంతో సుమారు గంటకుపైగా వాహనాలు నిలిచిపోయాయి. సత్తుపల్లి ఏసీపీ నర్సింగోజు వెంకటేష్ నేతృత్వంలో పోలీసులు శ్రమపడి వాహనాలన్నింటినీ సభావేదిక సమీపానికి పంపించారు. ఐజీ షానవాజ్ ఖాసీమ్ ట్రాఫిక్‌ను పరిశీలించారు.



ట్రాఫిక్ మళ్లిస్తున్న పోలీసులు

సబ్బండ కులాలు సమష్టిగా పోరాటం చేయాలి

తల్లాడ: తెలంగాణ రాష్ట్రంలో 90 శాతంకు పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్బండ కులాలు ఐక్యమత్యంగా పోరాటం చేసి స్వరాజ్యాన్ని సాధించుకోవాలని డీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ పిలుపు నిచ్చారు. బుధవారం తల్లాడ గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ వద్ద పాదయాత్రలో భాగంగా స్తూపం వద్ద డీఎస్‌పీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. మెజార్టీగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు వందల సంవత్సరాలుగా వెనుకబడి ఉంటున్నారనీ, అగ్రకులాల వారికి ఓట్లేసి వారి చెప్పు చేతల్లో ఉంటున్నారని తెలిపారు. స్వరాజ్య పాదయాత్ర ద్వారా సబ్బండ కులాలకు రాజకీయ చైతన్యాన్ని కల్గిస్తూ రాబోవు రోజుల్లో అగ్ర కులాల వారి పెత్తనంపై పోరాటం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తొంబై శాతం ఉన్న సబ్బండ కులాల వారే తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించాలని అన్నారు. కార్యక్రమంలో డీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జీ శంకర్, గిరి, సంజీవ, డీఎస్‌పీ నాయకులు పాల్గొన్నారు.



తల్లాడలో డీఎస్‌పీ స్తూపం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్

నేటి నుంచి ‘కంటి వెలుగు’ ప్రారంభం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలోని అంబేడ్కర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం గురువారం ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రారంభిస్తారని కమిషనర్ కె.సుజాత బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గంగారం రైతువేదిక, బుగ్గపాడు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎంపీపీ దొడ్డా హైమావతి, జెడ్పీటీసీ సభ్యులు కూసంపూడి రామారావు ప్రారంభిస్తారని గంగారం వైద్యాధికారి అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

కల్లూరు/కల్లూరు రూరల్: కల్లూరు పంచాయతీ, పేరువంచ, చెన్నూరు పంచాయతీ పరిధిలో గురువారం నుంచి కంటివెలుగు కార్యక్రమం ప్రారంభమౌతుందని కల్లూరు మండల అభివృద్ధి అధికారి, కల్లూరు, పేరువంచ, చెన్నూరు పీహెచ్‌సీ వైద్యాధికారులు నవ్యకాంత్, లావణ్యలు తెలిపారు. ఆయా గ్రామాల్లో క్యాంపులు పెట్టి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయనున్నట్లు వారు పెర్కొన్నారు. గ్రామాల్లో క్యాంపు తేదీల కోసం మీగ్రామ సెక్రెటరీ కాని ఏఎస్ఎం లేదా ఆశ కార్యకర్తలను సంప్రందించాలని కోరారు. క్యాంపుకు వచ్చేవారు ఆదార్ కార్డు, ఫోన్ నంబర్ తీసుకు రావాలన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



వైరా: మాట్లాడుతున్న రాందాస్ నాయక్



సత్తుపల్లిరూరల్: బీజేపీ, కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు



కారేపల్లి: పోలీసుల అదుపులో ఉన్న బీజేపీ నాయకులు


వైరా: బీఆర్ఎస్ సభ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకుడు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. వైరాలో కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే.. నేడు బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయించడం సీఎం కేసీఆర్‌కే చెల్లిందని విమర్శించారు. కేసీఆర్ నిర్వహించిన బహిరంగ సభ వలన ఖమ్మం జిల్లా జనజీవనం స్తంభించిందన్నారు. ప్రైవేటు, ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకొని ప్రజలను సభలకు తీసుకెళ్లడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి సీతారాములు, యడ్లపల్లి వీరయ్య, పాలేటి నర్సింహారావు, పాదిలి హరినాథ్, బొళ్ల గంగారావు, పల్లపు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: ఖమ్మంలో బీఆర్ఎస్ సభ సందర్భంగా సత్తుపల్లిలోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులను పోలీసులు మంగళవారం అర్ధరాత్రి ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామి, నాయుడు రాఘవరావు, మున్నా మిశ్రా, మద్దిశెట్టి సామేలు, కాంగ్రెస్ నాయకులు ఎండీ బాబా, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు నందునాయక్‌లు ఉన్నారు.


కల్లూరు: ఖమ్మంలో బీఆరెస్ బహిరంగ సభ దృష్ట్యా కల్లూరు పోలీసులు బుధవారం కాంగ్రెస్, బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి మధ్యాహ్నం సమయానికి విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో పెద్దబోయిన దుర్గాప్రసాద్, సయ్యద్ చోటో, కృష్ణ, సమీర్, బీజేపీ మండలాధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ, నాయకులు వెంకటేశ్వరరావు, కొమ్ము బాబు, వడ్డేపల్లి దయాకర్‌లు ఉన్నారు.

కారేపల్లి: ఖమ్మంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నేపథ్యంలో ఎలాంటి ఆందోళనలు చేయకుండా బీజేపీ, ఎన్డీ నాయకులను మంగళవారం రాత్రి ముందస్తు అరెస్టు చేశారు. పోలీసులు ముందస్తు అదుపులోకి తీసుకున్న వారిలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వై.ప్రకాశ్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, బీజేపీ నాయకులు తురక నారాయణ, తురక అనీల్, గడ్డం దిలీప్‌కుమార్, తురక కోటేశ్వరరావు, పవన్‌కుమార్, సన్ని తదితరులు ఉన్నారు.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి



వైరా: ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు



మధిర: ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం



సత్తుపల్లిటౌన్: ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర

వైరా: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు వైరాలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఎన్టీర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చెరుకూరి చలపతిరావు, కిలారు సురేందర్, పర్సా రామకృష్ణ, మోత్కూరి వెంకటేశ్వరరావు, దేవరమెట్ల పూర్ణచంద్రరావు, మందడపు మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మధిర: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతురావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సందర్భంగా మధిర ట్యాంక్ బండ్ వద్ద నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు.

చింతకాని: ఎన్టీఆర్ వర్ధంతిని మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు తాజుద్దీన్ మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హనుమంతురావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, మండల నాయకులు గోపాలరావు, సోందు సాహెబ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సత్యం, శేషయ్య, తిరుమలరావు, రామకృష్ణ, మంగయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్లలో టీడీపీ, బీఆర్ఎస్‌ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీడీపీ మండలాధ్యక్షుడు తాతా సుధాకర్‌రావు, సైదులు, శ్రీనివాసరావు, రాంబాబు, మహబూబ్, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని గాంధీ సెంటర్‌లో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సామేలు, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్‌వలీ, రామారావు, లాల్‌సాహెహెబ్, షేక్ మస్తాన్, షేక్ హౌలాలి, జానీ, బుర్రా నారాయణ, ఏడుకొండలు, రంగా, శంకర్ రావు, మోహన్‌రావు, పరమేశ్వరరావు, నాగిరెడ్డి, అంజయ్య, తదితరులున్నారు.

కారేపల్లి: కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కనగాల సాంబశివరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ కారేపల్లి గ్రామ శాఖ ఎండీ యాకూబ్ అలీ అధ్యక్షతన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, యాకూబ్ అలీ, రామారావు, రమేష్‌నాయుడు, లక్ష్మీనారాయణ, కోటా చారి, మంగీలాల్, కొండలరావు, మధు, సత్యం, వెంకటేశ్వర్లు, ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో...

మండలంలోని కమలాపురం గ్రామంలో తెలుగు రైతు జిల్లా నాయకులు దూదిపాళ్ల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్, ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

తల్లాడ: తల్లాడలో టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రేజర్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసరాజు, రాము, కృష్ణార్జున్, శ్రీనివాసరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, అనీల్, రంగయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి..

సత్తుపల్లిటౌన్: తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చి కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లిలోని ఆయన కాంస్య విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలారాణి, వీరపనేని బాబి, కృష్ణయ్య, అనీల్, పవన్, వెంకటేశ్వరరావు, చాంద్‌పాషా, రాఘవేంద్ర, అప్పారావు పాల్గొన్నారు.

రాయన్నపేటలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

బోనకల్: మండలంలోని రాయన్నపేట గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం భూమిపూజ చేశారు. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ.. తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, మైనేని రవి, బానోత్ శివలాల్, బందం అనీల్, రావుట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బోనకల్: భూమిపూజ చేస్తున్న వాసిరెడ్డి రామనాథం

అటెన్షన్ ప్లీజ్

ఆగని అక్రమ ఇసుక రవాణ

ముదిగొండ మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. మండలంలో గంధసిరి, పెద్దమండవ మున్నేరుల నుంచి రోజుకు పదుల సంఖ్యలో రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు పూర్తిస్థాయిలో చొరవ తీసుకోవడం లేదని ఆరోపణలొస్తున్నాయి. రోడ్లపై రయ్యన దూసుకుపోతున్న ఇసుక అక్రమ రవాణాదారులను చూసిచూడకుండా వదిలేయడంతో సంభందిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఉన్నారని సమాచారం. దీనిపై రెవెన్యూ యంత్రాంగం చొరవ తీసుకుని చర్యలు చేపట్టాలని ముదిగొండ మండల ప్రజలు కోరుతున్నారు.

– ముదిగొండ



ప్రశ్నించాల్సిన అధికారి : శిరీష్, తహసీల్దార్, ముదిగొండ
సెల్ నంబర్: 9701346960